సిట్టింగులకే మళ్లీ టికెట్లు

ఉప్పల్‌లో మార్పు, గోషామహల్, నాంపల్లి పెండింగ్



హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త : అధికార బిఆర్ఎస్ ఎన్నికల శంఖారా వాన్ని పూరించింది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాను ఆపార్టీ అధినేత, సిఎం కెసిఆర్ ప్రకటించారు. అన్ని పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించారు. సోమవారం పంచమి తిథి కావడంతో ఇదే శుభముహూర్తం గా అభ్యర్థులను ప్రకటించారు. అభ్యర్థుల్లో పెద్దగా మార్పులు చేర్పులూ చేయలేదు. గ్రేటర్ పరిధి లోని ఉప్పల్‌లో అభ్యర్థిని మార్చారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి స్థానంలో బండారి లక్ష్మా రెడ్డికి అవకాశం కల్పించారు. గోషామహల్, నాంపల్లి అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పెండింగ్‌లో పెట్టారు.కాగా,ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో మజ్లీస్‌తో కలిసి 29 అసెంబ్లీ సెగ్మెంట్లలో గెలిచి తీరుతామని ప్రకటించిన కెసిఆర్..ఆ స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించడం గమనార్హం.

మల్కాజ్‌గిరి-మైనంపల్లి హనుమంతరావు, కుత్బుల్లాపూర్-వివేకానంద, కూకట్‌పల్లి-మాధవరం కృష్ణారావు, ఉప్పల్-బండారి లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్-దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మహేశ్వరం-సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్-ప్రకాశ్‌గౌడ్, శేరిలింగంపల్లి -అరికెపూడి గాంధీ, ముషీరాబాద్-ముఠా గోపాల్, మలకేపేట-తీగల అజిత్‌రెడ్డి, అంబర్‌పేట-కాలేరు వెంకటేష్, ఖైరతాబాద్-దానం నాగేందర్, జూబ్లీహిల్స్-మాగంటి గోపినాథ్, సనత్‌నగర్ -తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్వాన్-ఐందల కృష్ణయ్య, చార్మినార్-ఇబ్రహీం లోడీ, చంద్రాయణగుట్ట-ఎం.సీతారాంరెడ్డి, యాకుత్‌పుర-సామ సుందర్‌రెడ్డి, బహదూర్‌పుర-అలీ బక్రీ, సికింద్రాబాద్-టి.పద్మారావుగౌడ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-లాస్య నందితల పేర్లు ఖరారు చేశారు. నాంపల్లి, గోషామహల్ నియోజకవర్గాలకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయాల్సి ఉంది.

ఆనందంలో మునిగిపోయిన అభ్యర్థులు

సిఎం కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థులు ఆనందంలో మునిగిపోయారు. అనుచరులతో కలిసి సంబరాలు చేసుకు న్నారు. పటాకులు పేల్చి.. మిఠాయిలు పంచుకు న్నారు. తమతమ నియోజకవర్గాల్లో పర్యటిస్తూ హంగామా చేశారు. తమనేతకే మళ్ళీ టికెట్ దక్కిందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

నిరాశలో ఆశావహులు..

గ్రేటర్‌లోని వివిధ నియోజకవర్గాల నుంచి టికెట్ ఆశించిన పలువురు ఆశావాహులు నిరుత్సాహంతో ఉన్నారు. ఖైరతాబాద్‌లో మన్నెగోవర్ధన్‌రెడ్డి, ఉప్పల్‌నుంచి బొంతు రామ్మోహన్, ఎల్బీనగర్ రామ్మోహన్‌గౌడ్, కంటోన్మెంట్ మన్నె క్రిషాంక్, అంబర్‌పేట్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి, ముషీరాబాద్ ఎం.ఎన్‌శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి డిప్యూటీ మేయర్ భర్త మోతే శోభన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ నుంచి బాబా ఫసీయుద్దీన్, రావుల శ్రీధర్‌రెడ్డి, శేరిలింగంపల్లి నుంచి బండి రమేష్, రాజేంద్రనగర్ నుంచి పటోళ్ల కార్తీక్‌రెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి తదితరులు టికెట్ ఆశించారు. సిఎం కెసిఆర్ సిట్టింగ్‌లకే టికెట్ ఇవ్వడంతో నిరుత్సాహంలో ఉన్నట్ల తెలుస్తుంది.

బేతికి హ్యాండ్.. బిఎల్ఆర్‌కు కారు టిక్కెట్

ఉప్పల్ సిట్టింగు ఎమ్మెల్యేకు దక్కని అసెంబ్లీ టిక్కెట్టు

బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త : ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి పార్టీ అధిష్టానం టిక్కెట్ నిరాకరించింది. ఆయన స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డికి టిక్కెట్ కేటాయిస్తూ సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. ప్రగతి భవన్‌లో ప్రకటించిన అభ్యర్థులల్లో గ్రేటర్ మొత్తంలో ఒక్క ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఉండడం గమనార్హం. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పార్టీ సీనియర్ నేతలను, సొంత పార్టీ కార్పొరేటర్లను సరిగ్గా పట్టించుకోకపోవడం, అనుచరవర్గం చేస్తున్న దందాల తో పలు ఫిర్యాదులు వెళ్లినట్లు పార్టీ నేతలు పేర్కొంటున్నారు. చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవిని కులం పేరుతో తిట్టారని ఆమె బహిరంగ ఆరోపణలు చేయడం, కొందరు కార్పొరేటర్లకు, ఎమ్మెల్యే వర్గీయులకు డివిజన్‌లో అంతర్గత వివాదాలు ఉండ డంతో వారిని నివారించలేకపోయారనే విమర్శలు వచ్చాయి. డివిజన్ పదవులలో కూడా కార్పొరేటర్లకు వ్యతిరేకంగా మరో వర్గాన్ని ఏర్పాటు చేసి ప్రోత్సహించారని పార్టీ నేతలు బహిరంగంగా విమర్శలు చేశారు. మరోవైపు ఎమ్మెల్యే వెంట ఉన్న కొందరు కిందిస్థాయి నేతలు పైరవీలతో ఆయనను తప్పుదారి పట్టించినట్లు ఫిర్యాదులు వున్నాయి. ఇటీవల మంత్రి కేటిఆర్ ఉప్పల్ పర్యటన నేపథ్యంలో ప్లెక్సీ విషయంలో గొడవ పడడం కూడా తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఉప్పల్ టిక్కెట్ కోసం మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కూడా అనేక ప్రయత్నాలు చేశారు. వివిధ కుల సంఘాలతో విందు సమావేశాలు ఏర్పాటు చేసి తనకు టిక్కెట్ ఖాయమని ప్రకటించారు. అయితే అధిష్టానం బొంతు రామ్మోహన్ పేరును పరిశీలన లోకి తీసుకోకుండా ఐదేళ్లుగా పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న బండారి లక్ష్మారెడ్డి వైపే మొగ్గు చూపింది. వ్యక్తిగతంగా ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డికి మంచి పేరు ఉన్నప్పటికి కొందరు కిందిస్థాయి నేతలు, మరికొందరు ప్రముఖులు ఆయనను తప్పుదారి పట్టించినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ఏది ఏమైనా ఉప్పల్ అసెంబ్లీ టిక్కెట్ బేతి సుభాష్ రెడ్డికి నిరాకరించడంతో ఆయన వర్గీయులు తీవ్ర అసంతృప్తితో ఉండగా, బండారి లక్ష్మారెడ్డి వర్గీయులు స్వీట్లు పంచి సంబరాలు చేసుకుంటున్నారు. గతంలో ఉప్పల్ నుంచి పోటీ చేసిన అనుభవం ఉన్న బండారి లక్ష్మారెడ్డికి ఈ సారి లక్ష మెజార్టీతో గెలుస్తానని సోమవారం ప్రకటించారు.

బండారి లక్ష్మారెడ్డికి టిక్కెట్ కేటాయించడంతో సంబరాలు చేస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తలు

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అభినందనలు తెలుపుతున్న దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు లాస్య నందిత, నివేదిత, తల్లి గీత

కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా లాస్య నందిత

కంటోన్మెంట్, ఆగస్టు 21 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే దివంగత సాయన్న కుమార్తె లాస్య నందితకు కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పేరు ప్రకటించడంతో సోమవారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా లాస్య నందిత, తల్లి గీత, అక్క సోదరి నివేధితలు కలిసి మంత్రి ఆశీస్సులు తీసుకున్నారు.

పద్మారావుగౌడ్‌కు బిఆర్ఎస్ టికెట్ ఖరారు

కావడంతో అడ్డగుట్టలో సంబరాలు

డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు స్వీట్లు తినిపిస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 21 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు టికెట్ ఖరారు చేయడంతో సోమవారం అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పద్మా రావుకు అభినందనలు తెలిపి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను బారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తామన్నారు. అదే విధంగా పద్మారావు గౌడ్‌కు బిఆర్ఎస్ అభ్యర్థిగా టికెట్ ఖరారు చేయడంతో అడ్డగుట్టలో పార్టీ శ్రేణులు అడ్డగుట్టలో బాణ సంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

మంత్రి తలసాని ఇంటి వద్ద సంబరాలు

కంటోన్మెంట్, ఆగస్టు 21 ప్రభాతవార్త: సనత్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఖరారు కావడంతో సోమవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,కార్పొరేటర్లు మంత్రి తలసానిని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసానిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అదే విధంగా బాణ ఎసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, నాయకులు స్కైలాబ్ యాదవ్, ధర్మేంధర్ యాదవ్, ఆకుల హరికిష్ణ, బాల్ రెడ్డి, హన్మంత్ రావ్, వెంకటేశ్ రాజు, శ్రీహరి, నరేందర్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

వాహనంపై నుంచి పడి వ్యక్తి మృతి

ఎల్.బి.నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: ద్విచక్ర వాహనంపై నుంచి పడి ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా మల్కాపురం గ్రామానికి చెందిన బోయిని చంద్రకాంత్ (29) కొత్తపేటలో నివాసం ఉంటున్నాడు. చైతన్యపురిలో పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా సోమవారం కొత్తపేట జైనమందిర్ మారుతి నగర్ వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో చంద్రకాంత్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. తలకు గాయాలు కావడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. రోడ్డు వెంట పెద్దఎత్తున రక్తం కారింది. కేబుల్ వైరు తాకడం వల్లే ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

రెగ్యులరైజ్ చేయాలని ఎంపిహెచ్ఎల ధర్నా

అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న ఎంపిహెచ్ఎలు ప్రతినిధులు

సైఫాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: గత ఏడు రోజులుగా సమ్మెచేస్తున్న రెండోవ ఎఎన్ఎంలు, వైద్య ఆరోగ్య శాఖ-కాంట్రాక్ట్ ఎంపిహెచ్ఎ (ఎఫ్)లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది సోమవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ఆనేక మంది నర్సులు పాల్గొని నినదించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు ఫసియుద్దీన్, హైమవతి, కృష్ణవేణి, సుగుణ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంపిహెచ్ఎ పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎంపిహెచ్ఎల సర్వీస్‌లను రెగ్యులరైజ్ చేయాలని, 11వ పిఆర్‌సి ప్రకారం కనీస వేతనం 31, 040 రూపాయలు చెల్లించాలని, అలాగే డిఎ, హెచ్ఆర్ఎ, ఇతర అలవెన్సులను, పెండింగ్ అలవెన్సులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం వారు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రఘునందనరావు

మహాధర్నాలో మాట్లాడుతున్న ఈటెల రాజేందర్

ధర్నాచౌక్, ఆగస్టు 21, ప్రభాతవార్త: విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రఘునందనరావు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో విద్యారంగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం జూలై 18 నుండి ఆగస్టు 21 వరకు చేపట్టిన ఉపాధ్యాయ ఉద్యమ జాగరణలో ముగింపు కార్యక్రమం మహాధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్‌ను గద్దె దించటమే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై శాసనసభలో మాట్లాడే అవకాశం కూడా ఈ ప్రభుత్వం ఇవ్వటం లేదని మండిపడ్డారు. కేసీఆర్‌కు బుద్ధి చెప్పే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని, అందుకు కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మనుమడే స్వయంగా రాష్ట్రంలో విద్యాసంస్థల దుస్థితిపై స్పందించినప్పటికీ ఈ ప్రభుత్వంలో మాత్రం ఏమాత్రం చలనం రాలేదని మండిపడ్డారు. తపస్ అధ్యక్ష కార్యదర్శులు హనుమంతరావు, నవాత్ సురేష్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వారి కుటుంబాలకు కూడా ఓట్లుంటాయనే విషయం ప్రభుత్వం గుర్తుంచుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ఎం జాతీయ సంఘటనా కార్యదర్శి గుంత లక్ష్మణ్, పాలేటి వెంకట్రావు, డాక్టర్ సూం విష్ణువర్ధన్ రెడ్డి, అయిఈనేని నంరేందర్‌రావు, అలుగుపల్లి పాపిరెడ్డి, బెండి భాష, బండి రమేష్, తెలకలపల్లి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

సినీనటుడు నోయల్

మొక్కలు నాటుతున్న సినీనటుడు నోయల్ ఇతరులు

నాచారం, ఆగస్టు 21 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సినీనటుడు నోయల్, ప్రఖ్యాత ఫిట్నెస్ ట్రైనర్ మోహన్ లాల్ పేర్కొన్నారు. పల్లవి ఇంజనీరింగ్ కాళాశాలలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నటుడు నోయల్, ఫిట్‌నెస్ ట్రైనర్ మోహన్ లాల్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని, విద్యను ప్రేమిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాల ఎదగాలని ఆకాంక్షించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకోవల్సిన భాద్యతకూడా మనదే అన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేసి 1800 వందల మంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిపీఎస్, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మల్కా కొమురయ్య, కాలేజ్ డైరెక్టర్ నవీన్, ప్రిన్సిపల్ డా. బాలరాజు, ఓవో శ్రీధర్, డైరెక్టర్ గోవర్ధన్ తో పాటు కాలేజ్ హెచ్ఓడీలు విధ్యార్థులు పాల్గొన్నారు.

బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

చిక్కడపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త: రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అస్సోం రాష్ట్ర సిపాజర్ నియోజకవర్గం శాసనసభ్యుడు పరమానంద రాజ్‌బోంగ్షి అన్నారు. జాతీయ పార్టీ ఆదేశాల మేరకు గాంధీనగర్ డివిజన్‌లోని టిఆర్టీ గ్రౌండ్స్‌లో బిజెపి డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్ అధ్యక్షతన డివిజన్ బిజెపి కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా అసొం రాష్ట్ర సిపాజర్ నియోజకవర్గం శాసనసభ్యుడు పరమానంద రాజ్‌బోంగ్షి హాజరై ప్రసంగించారు. త్వరలో రాష్ట్రంలో జరగబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి కార్యకర్తలు, నాయకులను సన్నద్ధం చేసేందుకుగాను కార్యచరణ ప్రణాళికలో భాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 119 మంది బిజెపి ఎమ్మెల్యేలను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నియమించారు. ఇందులో భాగంగా గాంధీనగర్ డివిజన్‌కు అసొం రాష్ట్ర సిపాజర్ నియోజకవర్గం శాసనసభ్యుడు పరమానంద రాజ్‌బోంగ్షి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సహాప్రముఖ్ రిపుంజాయ్ సేయికై, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయకుమార్, బిజెపి నగర నాయకుడు ఎ.వినయకుమార్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 40 లక్షల మంది ఓటర్లు

హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త: హైదరాబాద్ జిల్లాలో ఓటరు ముసాయిదా జాబితాను ఎన్నికల అధికారులు విడుదల చేశారు. జిల్లాలోని 15 నియోజకవర్గా ల పరిధి లో మొత్తం 40,30,989 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అందు లో పురుష ఓటర్లు 12,09, 972 మంది కాగా, మహిళా ఓటర్లు 20,90,727 మంది, ట్రాన్స్ జెండర్ల ఓట్లు 290 ఉన్నారు. అత్యధికంగా జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో 3,56,995మంది, అత్యల్పంగా చార్మినార్ నియోజకవర్గంలో 2,16,648 మందిది ఓటర్లు ఉన్నట్లు ముసాయిదా చెబుతుంది. హైదరాబాద్ జిల్లాలో 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఈసి వెల్లడిచింది. ఆక్టోబర్ 4న తుదీ జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొంది.

జీతాలు చెల్లించాలని కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం ముందు ధర్నా

కంటోన్మెంట్, ఆగస్టు 21 ప్రభాతవార్తః సికింద్రాబాద్ సబ్ ఏరియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గత సంవత్సరం కాంట్రాక్టు దక్కించుకున్న బెస్ట్ సెక్యూరిటీ సర్వీసెస్ ఓరియంటల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ కాంట్రాక్టు సంస్థలు కార్మికులకు జూన్ నెల జీతాలు నేటికీ చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలాంటి కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకుని ముఖ్య యజమాని అయిన కంటోన్మెంట్ బోర్డు ద్వారా కార్మికులకు జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, యూనియన్ అద్యక్షుడు ఎం. నర్సింహ్మ డిమాండ్ చేశారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు ధర్నా జరిపి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యాక్రమంలో సబ్ ఏరియా కార్మికులు పాల్గొన్నారు.

సల్లంగా చూడమ్మ..

నాగుల పంచమి సందర్భంగా సోమవారం పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ముగిసిన మద్యం షాపుల కేటాయింపు

హైదరాబాద్ - 80, సికింద్రాబాద్ - 99షాపులకు లక్కీడ్రా

మేడ్చల్ 114 , మల్కాజ్‌గిరి 89 మద్యం దుకాణాల కేటాయింపు

పారదర్శకంగా షాపుల కేటాయింపు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మద్యంషాపులకు డ్రా తీస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశానుసారం సోమవారం హైదరాబాద్ ఎక్సైజ్ జిల్లాలో మొత్తం 80షాపులకు, సికింద్రాబాద్ ఎక్సైజ్ జిల్లా పరిధిలో 99 ఎషాపులకు లాటరీ పద్దతి ద్వారా దరఖాస్తుదారులకు కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం అంబర్‌పేట్ రాణాప్రతాప్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లాకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి డ్రా నిర్వహించగా.. సికింద్రాబాద్‌కు పరిశ్రమల శాఖ సంచాలకులు కృష్ణ ఆదిత్య లాటరీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దరఖాస్తుదారులు సహాయ సహకారాలు అందించారని షాప్‌నెంబర్ల ప్రకారం లాటరీ తీసి కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో షాపులు పొందిన వారు 24 గంటల్లో మొదటి కిస్తీ కట్టాలనని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో సికింద్రాబాద్,హైదరాబాద్ ఎక్సైజ్ సూపరిడెంట్‌లు పవన్, విజయ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మేడ్చల్ మల్కాజ్‌గిరికి జిల్లాకు చెందిన మద్యం షాపుల కేటాంపకు నాగోల్‌లోని అనంతుల రాంరెడ్డి గార్డెన్‌లో లాటరీ నిర్వహించారు. రాష్ట్ర శిశుసంక్షేమశాఖ కమిషనర్ భారతి హోలికేరి మల్కాజ్‌గిరికి సంబంధించినవివి చూడగా..జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మేడ్చల్ సర్కిల్ పరిధిలో కలెక్టర్ అమోయ్‌కుమార్ లాటరీ పద్దతిని కేటాయించారు. మేడ్చల్ సర్కిల్‌కు సంబంధించి 114 మద్యం దుకాణాలు ఉండగా 7,519 దరఖాస్తులు వచ్చాయి. మల్కాజ్‌గిరి ఎక్సైజ్ సర్కిల్‌లో 88మద్యం దుకాణాలకుగానూ 6722 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అలాగే రంగారెడ్డి జిల్లాలో సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 134 దుకాణాలకు 10, 908 దరఖాస్తులు, శంషాబాద్ పరిధిలో 100దుకాణాలకు 10,811 దరఖాస్తులు వచ్చాయి. అత్యధిక దరఖాస్తుల్లో సరూర్‌నగర్ మొదటిస్థానంలో నిలవగా.. శంషాబాద్ రెండోస్థానంలో ఉంది. జిల్లాల వారిగా వచ్చిన దరఖాస్తులతో పోలిస్తే హైదాబాద్, సికింద్రాబాద్‌లలో తక్కువగా దాఖలయ్యాయి.

రాంగ్‌రూట్‌లో పోలీసు వాహనం!

ఖైరతాబాద్ పిజెఆర్ విగ్రహం వద్ద సిగ్నల్ దాటి రాంగ్‌రూట్‌లో పోలీసుల వాహనం వెళుతున్నా ట్రాఫిక్ కానిస్టేబుల్ చూస్తూ కూర్చున్నాడు. మరి సామాన్య వాహనదారుడు వెళితే వెంటనే ఫొటో తీస్తారు. రూల్స్ పోలీసులకు వర్తించవా?

ప్రేక్షక పాత్రలో ట్రాఫిక్ పోలీస్ రూల్స్ ప్రజలకేనా? పోలీసులకు వర్తించవా?

ఖైరతాబాద్‌లో అభివృద్ధి పనులు

ఖైరతాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: ఖైరతాబాద్ బడా గణేశ్ పరిసరాలలో వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్న దృష్ట్యా స్థానికంగా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు బల్దియా, మరోవైపు వాటర్ వర్క్స్ విభాగం వారు పలు ప్రాంతాల్లోని బస్తీల, కాలనీలలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల వంటివి అభివృద్ధి చేయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, సిసి రోడ్లు, ప్యాచ్‌వర్క్ పనులు తదితర వంటివి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని రైల్వే గేటు సమీపం నుంచి లైబ్రరీ చౌరస్తా వరకు పెద్ద డ్రైనేజీపై పైపులైన్‌లు వాటి వెంటనే రోడ్ల పనులు శరవేగంగా జరిగిపోతున్నాయి. దశాబ్దాల కాలం నాటి సమస్యలను కొందరు స్థానిక నాయకులు, పెద్దలు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లడంతో ప్రజాప్రతినిధులు ఆయా సంస్థల అధికారులతో మాట్లాడిన మేరకు అభివృద్ధి పనులు అందరి సమన్వయంతో జరుగుతున్నాయని వారే చెబుతున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తల సంబరాలు

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువత

సికింద్రాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త : బీఆర్ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌ను ప్రకటించి ఆయనకు టికెట్‌ను తిరిగి కేటాయించడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్పొరేటర్‌లు, నేతలు, కార్యాకర్తలు, అభిమానుల సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. బాణా సంచా కాల్చి సంతోషాన్ని పంచుకున్నారు. సీతాఫల్ మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేతలు, కార్యాకర్తలు, అభిమానులతో సందడి నెలకొంది. వందలాధిగా అభిమానులు కార్యాలయానికి వచ్చి డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌కు అభినందనలు తెలిపారు. పద్మారావు గౌడ్‌ను భుజాల పైకెత్తి అభిమానాన్ని ప్రదర్శించారు. కార్యాకర్తలు ప్రధానరోడ్లు, వీధుల్లో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. పద్మారావు గౌడ్‌ను సికింద్రాబాద్ అభ్యర్థిగా ప్రకటించడంతో నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. వీధులు గులాబీ రంగుపులుముకున్నాయి.

కార్యకర్తల కృషితోనే మళ్లీ టికెట్టు

దానం నాగేందర్

దానంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పార్టీ శ్రేణులు

ఫిల్మ్‌నగర్, ఆగస్టు 21, ప్రభాతవార్త : కార్యకర్తల కృషి వల్లనే నాకు మళ్ళీ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ కల్పించారని దానం నాగేందర్ అన్నారు. సోమవారం ఖైరతాబాద్ భారాస అభ్యర్థిగా ఆ పార్టీ అధినేత మళ్ళీ దానం నాగేందర్‌నే ప్రకటించడంతో ఫిల్మ్‌నగర్‌లోని ఎమ్మెల్యే నివాసం వద్ద కార్యకర్తల కోలాహలాల మధ్య ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఖైరతాబాద్ భారాస అభ్యర్థిగా ప్రకటించిన ఆ పార్టీ అధినేత కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. సీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని 18 బస్తీల అధ్యక్షులు మామిడి నర్సింగరావు, సంపంగి కిరణ్, బాల్‌రెడ్డి, తాటి రాములు, నాగేష్‌సాగర్, అబ్దుల్ ఘని, శ్రీను, నక్కరాములు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు లక్ష రూపాయల మైనార్టీ బంధు

ఫిల్మ్‌నగర్, ఆగస్టు 21, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టినటువంటి మైనార్టీ బంధు పథకం ఒక లక్ష రూపాయల చెక్కును సోమవారం ఖైరతాబాద్ నియోజకవర్గ మైనార్టీ సోదరులకు మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో దానం నాగేందర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్‌నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్‌రావు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్ డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్

రోడ్డు పనులను పరిశీలిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ సోమవారం డివిజన్‌లోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా హార్టికల్చర్ అధికారులు, సిబ్బందితో కలిసి అడ్డంగా ఉన్న చెట్టుల కొమ్మలను నరికించారు. అలాగే హిమాయత్‌నగర్ స్ట్రీ నెంబరు 2లో ఇటివల ప్రారంభించిన రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.

నాగుల పంచమి సందర్భంగా ఇమ్లీబన్ పార్కులో అన్నదానంలో పాల్గొన్న జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ లీడర్ జి శంకర్‌యాదవ్, సల్ల అశోక్‌యాదవ్, శ్వామ్‌యాదవ్, ఆంజనేయులు, గెల్ల బోయిన అశోక్‌కుమార్ తదితరులు

ప్రజా సమస్యలపై కార్పొరేటర్ పాదయాత్ర

స్థానికులతో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 21, ప్రభాతవార్త : ముఖ్య మంత్రి కెసిఆర్, మంత్రి బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వహక అధ్యక్షులు కెటిఆర్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరికెపుడి గాంధీ పిలుపు మేరకు సోమవారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆల్విన్‌కాలనీ ఫేస్ 1లో కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్ళి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పాదయాత్ర ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆల్విన్‌కాలనీ ఫేస్ 1లో అభివృద్ధి పనులన్నీ దాదాపూ పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను వెంటనే పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, రాజేష్‌చంద్ర, కాశినాథ్‌యాదవ్, జి.శ్రీనివాస్, శివరాజ్‌గౌడ్, వెంకట్‌నాయక్, వెంకటేష్‌గౌడ్, సంపత్‌రెడ్డి, నరసింగరావు, కృష్ణగౌడ్, కుమారచారి, శంకర్ పాల్గొన్నారు.

ముగిసిన తెలంగాణ స్క్వాష్ క్లోజ్డ్ చాంపియన్‌షిప్

గెలుపొందిన విజేతలతో మాజీ ఎంపి బుట్టా రేణుక, వి.శ్రీశైలం, శ్రీవాసు తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త: తెలంగాణ స్క్వాష్ క్లోజ్డ్ ఛాంపియన్‌షిప్ టైటిల్ విన్నర్లుర్లుగా పురుషుల విభాగంలో రోహన్ ఆర్య గోండి, మహిళా విభాగంలో ఆర్యా దివేది టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. హైటెక్ ఎరీనాలో జరిగిన ఫైనల్ పోటీలో తెలంగాణకు చెందిన నెం.1ప్లేయర్ రోహన్‌ఆర్య గోండి 11-1, 11-0, 11-1తో కరణ్ వశిష్ట్‌ను ఓడించగా, మహిళా విభాగంలో ఆర్య 11-4, 5-11, 11-8, 11-3తో రాష్ట్ర అగ్రశ్రేణి క్రీడాకారిణి ఈశ్వరియా పయ్యన్‌ను ఓడించింది.ఈసందర్భంగా జరిగిగిన ముగింపు వేడుకలకు మాజీ ఎంపి బుట్టారేణుక ముఖ్యజరై విజేతలకు బహుమతులు మెడల్స్,బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక శ్రేయస్సును ప్రోత్సహించడంలలో క్రీడల ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. గేమ్ పాయింట్ సహకారంతో తెలంగాణ స్క్వాష్ రాకెట్స్ అసోసియేషన్ ఈప్రతిష్టాత్మక ఛాంపి యన్‌షిప్‌ను నిర్వహించడంపట్ల ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ఏ వైస్ ప్రెసిడెంట్ వి.శ్రీశైలం, కార్యదర్శి సుధాగాని శ్రీవాసు, మూనవ హక్కుల కమిషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంధశ్శాస్తపద్యాలంకార ముఖారవిందం ఆచార్య కోవెల

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

నాంపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త : చంధస్సు, అలంకార శాస్త్రం, వచనపద్యం మూడునామాలుగా ఆచార్య సంపత్కుమాచార్యుల ముఖారవిందంపై కళాకాంతులీనుతుంటాయని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు చైర్మన్ డా. కె.వి.రమణాచారి అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, విస్తరణ సేవావిభాగం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగిన ఆచార్య కోవెల సంపత్కుమాచార్య స్మారకోపన్యాసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆత్మీయత అతిథులు డి.లక్ష్మణాచార్యులు, రింగు రామమూర్తి తదితరులతో ఆచార్య కోవెల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి డా. కె.వి.రమణాచారి మాట్లాడు తూ ఇంటిపేరు కోవెలకు సార్థకత చేకూరుస్తూ సంపత్కుమాచార్యుల ఇంట్లో అందరూ దేవతా మూర్తులేనని, విద్యాసంపన్నులు, వినయశీలులని, కుటుంబంలో నిత్యం సాహి త్య చర్చలు జరుగుతూ సాహిత్యమే సత్యం, శివం, సుందరంగా జీవితాన్ని గడిపేవారని తెలిపారు.

బేగంపేట నాలా సమస్య ప్రభుత్వం వచ్చాకే పరిష్కారం

ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట పాదయాత్రలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట ఆగస్టు 21,ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ లో ప్రధానంగా ఉన్న కూకట్‌పల్లి నాలా సమస్యను బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే పరిష్కరించడం జరిగిందని,కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.సోమవారం బేగంపేట డివిజన్ పరిధిలోని మయూరి మార్గ్,అల్లంతోట బాయి,చికోటి గార్డెన్ పరిధిలో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కల్సి ఎమ్మెల్యే 17వ రోజు పాదయాత్ర లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంపేట లో కూకట్‌పల్లి నాలాలో నీటి ఉధృతి పెరిగిందంటే నాలా పరివాహక బస్తీలైన వడ్డెర బస్తీ,బ్రాహ్మణవాడీ, అల్లంతోట బాయి,మయూరి మార్గ్,చికోటి గార్డెన్,ప్రకాష్ నగర్ ,ఎక్స్‌టెన్షన్ ,మాతాజీ నగర్ వాసులు నిద్రలేని రాత్రులు గడపాల్సిన దుస్థితి ఉండేదని, 60సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ,బీజేపీ పార్టీలు నాలా సమస్యను పట్టించుకోకపోవడంతో ప్రజలు దుర్భరమైన కష్టాలను ఎదుర్కొన్నారని,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం పదేళ్ల కాలంలోనే 60 శాతం నాలా సమస్యను పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి,బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి,అల్లంతోట బాయి నరేష్,సి.సత్యనారాయణ,గోవింద్,శేఖర్,టోపీ సురేష్,పాండు పాల్గొన్నారు.

బస్తీల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం

ఆవులమందలో బస్తీ వాసులను కలుసుకున్న డాక్టర్ రవీందర్ గౌడ్

బేగంపేట ఆగస్టు 21,ప్రభాతవార్త : బస్తీల్లో నివసిస్తున్న వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికార పార్టీ నేతలు విఫలమయ్యారని,సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రవీందర్ గౌడ్ ఆరోపించారు.సోమవారం రాంగోపాల్‌పేట డివిజన్‌లో ఆయన పాదయాత్ర నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాయికుమార్,రమేష్, ప్రవీణ్, సంజీవరావు,ఆంజనేయులు,శ్రీనివాస్‌గౌడ్,సభ సత్యనారాయణ,సోఫియా పాల్గొన్నారు.

సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆదం సంతోష్

కంటోన్మెంట్,ఆగస్టు 21 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ టికెట్ కోసం సోమవారం టీపిసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్ కుమార్ గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. ఈ సందర్భంగా తుకారాంగేట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆదం సంతోష్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నామన్నారు. తన భార్య ఆదం ఉమాదేవి రెండు పర్యాయాలు మెట్టుగూడ, బౌద్ధనగర్ డివిజన్ల కార్పొరేటర్‌గా పనిచేసిందన్నారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ అధ్యక్షులుగా పనిచేస్తున్నామన్నారు. అదే విధంగా కాంగ్రెస్ టికెట్ కోసం రెండు సార్లు ప్రయత్నించిన ఫలితం లేకపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు టికెట్ కెటాయించాలని అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

న్యూ క్లబ్‌లో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

కంటోన్మెంట్,ఆగస్టు 21 ప్రభాతవార్త: నాగుల పంచమిని పురస్కరించుకొని సోమవారం కంటోన్మెంట్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని న్యూక్లబ్ ప్రాంగణంలోని నాగ దేవత ఆలయంలో వందలాది మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యూ క్లబ్ అధ్యక్షుడు సోముల ప్రకాశ్ రావ్, ఉపాధ్యక్షులు రమేశ్, కోశాధికారి మధుసూదన్, మేనేజర్ శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఆకులరామారావ్, నర్సింగ్‌రావ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సికింద్రాబాద్ అసెంబ్లీ టికెట్ కేటాయించాలి

సైఫాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనకు సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గంకు మహారాష్ట్ర రాహుల్ గాంధీ టాస్క్‌ఫోర్స్ మాజీ అధ్యక్షుడు పి.మ్యాథ్యు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 23వ తేదీన టికెట్ కోసం గాంధీభవన్‌లో దరఖాస్తు చేస్తున్నానని ఇందుకు సంబంధించిన 50 వేల రూపాయల డిడిని సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చూపించారు. తాను గత 27 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి విశిష్టమైన సేవలు అందిస్తున్నానని, తన సేవలను గుర్తించాలని టికెట్ కేటాయించాలని ఆయన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాను స్వయంగా వారిని కలిసి విజ్ఞప్తి చేస్తానని, పార్టీ తనకు టికెట్ కేటాయిందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి : కొంతం దీపిక

సాంబమూర్తి నగర్‌లో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, ఆగస్టు 21 ప్రభాతవార్త: నాగదేవత అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. నాగుల పంచ మిని పురస్కరించుకొని సోమవారం మోండా డివిజన్‌లోని క్లాక్‌టవర్ వెస్ట్ మారేడ్‌పల్లిలోని న్యూ క్లబ్‌లో సాంబ మూర్తి నగర్ పరిసర ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం చేశారు.

రేపు తెలుగు విశ్వవిద్యాలయంలో గద్దర్ సంస్మరణ సభ

సైఫాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: ప్రజా యుద్ధనౌక, ప్రజా వాగ్గేయకారుడు గద్దరన్న సంస్మరణ సభ ఈ నెల 23వ తేదీ సాయంత్రం ఐదున్నర గంటలకు పబ్లిక్‌గార్డెన్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో జరుగుతుందని గద్దరన్న సంస్మరణ కమిటి తెలిపింది. ఈ మేరకు సోమవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటి ప్రతినిధులు కె.ఎస్.రాందాస్, కె.కె.రాజా, గనుమల జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ గద్దరన్న కుమారుడు సూర్యకిరణ్, కుమార్తె వెన్నెల సమక్షంలో ప్రముఖ విద్యావేత్తలు, కవులు, రచయితలు, గాయకులు, కళాకారులు, మేధావులు గోరెటి వెంకన్న, విమలక్క, కె.జయరాజు, నల్లగొండ గద్దర్, యశపాల్, మచ్చ దేవేందర్, మెట్టుపల్లి సురేందర్, లెల్లె సురేష్. ఏపూరి సోమన్న, మధుప్రియ, వేదకుమార్, జె.బి.రాజు, పాశం యాదగిరి, కె.మహేశ్వర్‌రాజ్, వి.హనుమంతరావు, జి.వివేక్ వెంకటస్వామి, అల్లం నారాయణ, బి.ఎస్.రాములు, కె.రాములు, ఆకునూరి మురళి, ప్రొఫెసర్ జి.హరగోపాల్ తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఈ సభలో గద్దర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

వైభవంగా టప్పామైసమ్మ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

మెహిదీపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త : టప్పామైసమ్మ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం భక్తజనసందోహానందమ భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. మూడురోజుల పాటు నిర్వహించిన వేడుకల అనంతరం సోమవారం టప్పామైసమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో కార్వాన్ పరిసర ప్రాంతాలన్ని అధ్యాత్మిక శోభతో నిండిపోయాయి. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ, బిజేపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్, బిఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్, గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాష్, నాయకులు స్వరూప్ జైశ్వాల్, బిజెపి గుడిమల్కాపూర్ డివిజన్ నాయకులు దేవర వంశీ,సునీల్ యాదవ్‌లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహోత్సవంలో కమిటీ సభ్యులు సచిన్ కమ్లేకర్, సూర్య, జానకీరాం, సుదీర్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డాక్టర్ కడారు అనసూయ రచించిన 'సాగర కెరటాలు' కవితా సంపుటి ఆవిష్కరణ

చిక్కడపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త: అమృత ఫౌండేషన్ ఆధన్వర్యంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ కడారు అనసూయ రచించిన 'సాగర కెరటాలు' కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. సుప్రసిద్ధ కవి, విమర్శకులు, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు, కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మిక పరిశోధకులు, ఆదాయపుపన్ను శాఖ పూర్వ చీఫ్ కమిషనర్ ఎం.నరసింహప్ప, నేటినిజం ఎడిటర్ బైస దేవదాస్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, విమలసాహితి సమితి అధ్యక్షుడు, ప్రముఖ కవి డాక్టర్ జెల్లి విద్యాధరరావు, ప్రముఖ భాషావేత్త, కవయిత్రి, గజల్ క్వీన్ రాజావాసిరెడ్డి మల్లీశ్వరి, అమృత ఫౌండేషన్ చైర్మన్, సాహితీ విశారద డాక్టర్ యశోధ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కవిసమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

అభివృద్ధిలో నార్సింగి మున్సిపాలిటీని నెంబర్ వన్‌గా మారుస్తాం

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

రూ.3.33కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గౌలిదొడ్డి వద్ద అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, ఆగస్టు 21 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లాలోనే నార్సింగి మున్సిపాలిటీని నెంబర్ వన్‌గా మారుస్తామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని పట్టినాగులపల్లి, గౌలిదొడ్డి ప్రాంతాలలో రూ.3.33కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి, కమ్యూనిటీహాల్ వంటి పనులకు చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖాయాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్‌లతో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపించామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేయడం వల్లనే ప్రజలలో మాపై విశ్వాసం రెట్టింపు అవుతుందని, ఎన్నికలు ఏవి వచ్చిన ప్రజలంతా మా వైపే మొగ్గు చూపుతూ, బిఆర్ఎస్ అభ్యర్థులనే గద్దెనెక్కిస్తున్నారన్నారు. నాయకులు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులు తెలుసుకొని మున్సిపల్ సమావేశాల్లో చర్చించి, తీర్మాణాలు చేయించి పరిష్కారమయ్యేలా చూస్తు న్నారన్నారు. నిత్యం ప్రజల మధ్య ఏ నాయకుడు ఉంటారో ఆయననే ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదిస్తారన్నారు. ముఖ్యంగా తాగునీరు, భూగర్భ డ్రైనేజీ, వీధిదీపాలు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు, కమ్యూనిటీహాళ్లు, సీసీ రోడ్లు, స్మశాన వాటికలు ఇలా అన్ని రకాల అభివృ ద్ధి పనులను వేగంగా పూర్తి చేయిస్తున్నామన్నారు. ఇంకా మిగిలిపోయిన పనులంటే వాటిని కూడా త్వరలోనే పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్, దేవాలయ కమిటీ చైర్మన్ పొన్న రమేష్, సీనియర్ నాయకులు హరిశంకర్, తిరుపతయ్య, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించాలి : మంత్రి తలసాని

బేగంపేట ఆగస్టు 21,ప్రభాతవార్త : మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సోమవారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని రంగ్రేజీ బజార్‌లోని శిఖ్‌వాల్ సమాజ్ లో మూడు రోజుల పాటు నిర్వహించే తీజ్ మేళా ఎగ్జి బిషన్ ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఉత్పత్తులను తయారు చేసి ఈ ఎగ్జి బిషన్ లో విక్రయించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని,అన్నారు.మహిళలు స్వయం ఉపాధి పొందే విధంగా ప్రభుత్వం కూడా అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణా గౌడ్,కొసికే కిరణ్మయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బిసిలకు 50శాతం సీట్లు కేటాయించాలి

బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్‌కుమార్

కాంగ్రెస్‌నేత అంజన్‌కుమార్‌యాదవ్‌తో రాజ్‌కుమార్, నందగోపాల్, వేముల రామకృష్ణ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ తరపున బిసిలకు 50టికెట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సం

నాచారంలో బిఆర్ఎస్ నేతల సంబురాలు

నాచారంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, ఆగస్టు 21 ప్రభాతవార్త: బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే టికెట్ బండారి లక్ష్మారెడ్డికి కేటాయించడంతో నాచారంలో బీఆర్ఎస్ నేతలు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ నాయకులు, కార్యకర్తలతో కలసి సీఎం కేసీఆర్,మంత్రి హరీష్ రావు చిత్రపటాని పాలాభిశేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 2018లో బీఆర్ఎస్‌లో చేరిన లక్ష్మారెడ్డి పార్టీలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలకు తావివ్వకుండా సామాజిక సేవలో ముందు వరుసలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాచారం నుంచి బిఎల్ఆర్ నావాసం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, శాంతియిజన్ శేఖర్, భూపాల్ రెడ్డి, కొరపాక అంజి, రాంచందర్, దాసరి కర్ణ, అశోక్ విష్ణు, కెప్టెన్ కృష్ణ, బొడ్డు శివ, జిమ్ శివ, కట్టబుచ్చన్న, షేక్ రఫిక్, అనిల్, చిరు, రాజేష్, శివ, దత్తు, చైతన్య, చంద్రశేఖర్, రాములు, సురేందర్, కిట్టు, వెంకటేష్, ఆంధ్రూస్, మురళి, శంకర్, మధు, కామేశ్వరీ, అజ్మీరీ బేగం, వాణితో పాటు పలువురు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకాశ్‌గౌడ్ పేరు ప్రకటించిన అధిష్టానం

ఆరె మైసమ్మ వద్ద 51టెంకాయలు కొట్టిన మేయర్, డిప్యూటీ మేయర్‌లు

రాజేంద్రనగర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను ప్రకటించడం పట్ల ఆరె మైసమ్మ వద్ద 51కొబ్బరి కాయలు కొట్టిన నాయకులు

నార్సింగి, ఆగస్టు 21 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా హ్యాట్రిక్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేరును ప్రకటించడం పట్ల గండిపేట మండల బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాదవ్, యాదమ్మ, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ల లీడర్ కె.రామకృష్ణారెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీరాములు తదితరులు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు చంద్రశేఖర్, సాగర్‌గౌడ్, అస్లాం, సీనియర్ నాయకులు నాగరాజు, పాపయ్య యాదవ్, మలాకి రత్నం, నదీం, వెంకటేష్, రాజిరెడ్డి తదితరులు మహిమాన్వితి ఆరె మైసమ్మ వద్ద 51.కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. బాణాసంచాను పేల్చి, మిఠాయిలు పంచుకొని ఒకరికొకరు ఆలింగనం చేసుకొని మిఠాయిలు పంచుకున్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ వరుసగా నాలుగోసారి విజయం సాధించడ ఖాయమని బిఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నాయకుడు ప్రకాశ్‌గౌడ్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

జాతీయ లోక్ అదాలత్‌పై సమావేశం

నాంపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త : జాతీయ లోక్‌అదాలత్‌ను పురస్కరించుకొని 1వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్‌జడ్జి రమాకాంత్ సోమవారం మెట్రోపాలిటన్ న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్‌తో కలిసి స్టాండింగ్ కౌన్సిల్స్, బ్యాంకుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ అన్ని బ్యాంక్ అధికారులు, ప్రతినిధులు, స్టాండింగ్ కౌన్సిల్స్ వారివారి పరిధిలో సెప్టెంబరు 9 శనివారం జరుగబోయే జాతీయ లోక్‌అదాలత్‌లో అధిక సంఖ్యలో చెక్‌బౌన్స్ కేసులు, చెల్లింపు సెటిల్మెంట్ కేసులన పరిష్కారంపైన దృష్టిసారించాలని, అలాగే ఎన్ఐ యాక్టు కేసులు, పాస్‌యాక్ట్ కేసులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, బ్యాంకు వారు వారి కేసులు ఉన్న కోర్టు పరిధిలో వీలైనన్ని రాజీ అయ్యేలా చూడాలని, పార్టీలకు లోక్‌అదాలత్ గురించి వివరించి, కేసును రాజీచేసుకొంటే కలిగే ప్రయోజనాలను వివరించాలని కోరారు. వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కారాలు, తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో బ్యాంకు కో ఆర్డినేటర్లు, కౌన్సిల్స్, లీడ్‌బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

కంటోన్మెంట్ బిఆర్ఎస్ టికెట్ లాస్య నందితకు విక్రయించడంతో కార్యాలయంలో సంబరాలు జరుపుకుంటున్న బిఆర్ఎస్ శ్రేణులు

కంటోన్మెంట్, ఆగస్టు 21 ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ పక్షాన కంటోన్మెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందితకు టికెట్ కెటాయించడంతో సోమవారం కంటోన్మెంట్‌లోని గృహ లక్ష్మి కాలనీలోని సాయన్న నివాసం వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మిఠాయిలు పంచిపెట్టి బాణ సంచాలు పేల్చి లాస్య నందితకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్, డైరెక్టర్లు బి.నారాయణ, దేవులపల్లి శ్రీను, భాస్కర్ ముదిరాజ్, జీహెచ్ఎంసి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ ముదిరాజ్, బిఆర్ఎస్ నేతలు పనస సంతోష్, తేజ్‌పాల్, నిత్యానంద్,రేపాల వెంకటేశ్వర్లు, సదానంద్ గౌడ్, పిట్ల నాగేశ్, కాశిరెడ్డి, దాసరి కర్ణకుమార్, అజయ్, జోడి బ్రదర్స్,స్వామి, రాము తదితరులు పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కాలేరు

తెలంగాణ భవన్‌లో సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి మరోసారి పోటీ చేసే అవకాశం కల్పించిన బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్‌కు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం తెలంగాణ భవన్‌లో సిఎం కెసిఆర్‌ను ప్రత్యేకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశా..రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపా, ఇంకో అవకాశం ఇస్తే, మీ సేవకుడిలా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటా అన్నారు.అంబర్‌పేట ప్రజలు మంచివారిని, తమకు మంచి చేసే వారిని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుని నిలుపుకుంటారని పేర్కొన్నారు. అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధికి గతంలో ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు పాటుపడలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచాకనే వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.

కంటోన్మెంట్ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : మన్నెక్రిషాంక్

కంటోన్మెంట్, ఆగస్టు 21 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 8 వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై,కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్ఎంసీలో విలీనం చేయాలా లేదా అనే అంశాలపై తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నెక్రిషాంక్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాభిప్రాయ యాత్రను సోమవారం 4వ వార్డులోని పికెట్ నుంచి ప్రారంభించారు. ప్రజాభిప్రాయ పాదయాత్ర వచ్చే నెల 8 వరకు కొనసాగుతుందన్నారు.

కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి

ప్రజల నుంచి అందిన 113 ధరఖాస్తులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21, ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 113ధరఖాస్తులు అందినట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు. డిఆర్ఓ హరిప్రియతో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి ఆయన ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమస్యలను విన్నవించుకోవటానికి ధరఖాస్తులు, ఆర్జీలు ఇవ్వటం జరుగుతుందని వాటిని క్షుణ్ణంగ పరిశీలించి పరిష్కారం ఇవ్వాలని జిల్లా సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యలను తెలుపుకోవటానికి కలెక్టరేట్‌కు వస్తారని క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మళ్లీ బిఆర్ఎస్‌దే విజయం

శేరిలింగంపల్లిలో భారీ మెజార్టీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం : ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 21, ప్రభాతవార్త : నాపై నమ్మకం ఉంచి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థిగా మళ్ళీ ప్రకటించిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ప్రభుత్వవిప్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేకుండా మరింత బాధ్యతతో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిచి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలబెట్టడానికి నావంతు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. నా వెన్నంటి నిలిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, వార్డు సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు, ఉద్యమకారులకు, పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కార్వాన్ నియోజకవర్గం బిఆర్ఎస్‌గా అభ్యర్థి ఎ కృష్ణ

మెహిదీపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మిత్ర కృష్ణను ముఖ్యమంత్రి సోమవారం ప్రకటించారు. ఎస్సీ మాదిగ సామాజిక వర్గంకు చెందిన మిత్రకృష్ణ గుడిమల్కాపూర్ మూడు పర్యాయాలుగా జియాగూడ కార్పొరేటర్‌గా. 2009, 2016 కాగా స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా కూడా పనిచేశారు. అంతకు ముందు కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రులు వైయస్.రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, డిపార్ట్‌మెంట్ యూత్ కాంగ్రెస్ చైర్మన్‌గా 15 సంవత్సరాలు పనిచేశారు. అయితే 2023 డిసెంబర్‌లో జరిగే ఎన్నికల్లో కార్వాన్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.

అద్భుతంగా 'గీతాకదంబం' సుమధుర గీతాలాపన

చిక్కడపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త: రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి. రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాల వేదికపై 'గీతాకదంబం' పేరుతో సుమధుర గీతాలాపన కార్యక్రమం వీనులవిందుగా సాగింది. గాయనీ గాయకులు శాంతకుమారి, సత్యనారాయణ, హరికృష్ణ, కనక, చందూరు సుజాత, రాధ, గంటి విశాక్ష్మి, క్రోవి లలితావాణి, కృష్ణకుమారి, గన్నవరపు కామేశ్వరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అద్భుతంగా గానం చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి గాయనీ గాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నగరంలో యుపి ఎమ్మెల్యే సందర్శన

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలోని నల్లకుంట డివిజన్‌లో పర్యటన కోసం సోమవారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సారంగాపూర్ ఎమ్మెల్యే రాజీవ్‌గుబ్బర్ విచ్చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పతాధికారులు, కార్యకర్తలు ఆయనకు సాధరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నగర బిజెపి కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడి బూత్ ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు, అన్ని మోర్చాల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా పొదుపు సంఘాలు, అనాధశ్రమం ప్రముఖులతో వేర్వేరుగా సంభాషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నగర అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, నల్లకుంట కార్పొరేటర్ అమృతరావు, అంబర్‌పేట కన్వీనర్ శ్యామ్‌రాజు, వనం రమేష్, మధుసూధన్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు రమణానాయుడు తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీలను బలోపేతం చేయండి

కర్ణాటక ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు

సమావేశంలో మాట్లాడుతున్న మునిరత్నం నాయుడు

మూసాపేట, ఆగస్ట్ 21, ప్రభాతవార్త : ఆల్విన్‌కాలనీ పాపిరెడ్డినగర్ డివిజన్‌ల బిజెపి కార్యవర్గాలను బలోపేతం చేయడానికి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కర్ణాటకకు చెందిన రాజరాజేశ్వరి నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్‌లలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిజెపి గెలవాలంటే బూత్ కమిటీలను ఖచ్చితంగా బలోపేతం చేసి బలరపర్చాలని దిశనిర్దేశం చేశారు. ఈ వచ్చే మూడు నెలలు పార్టీకి కార్యకర్తలు అందరూ పూర్తి సమయం కేటాయించాలని సీనియర్ నాయకులందరూ ప్రతి గడపని వదలకుండా ప్రజలను కలిసి బిజెపి చేయబోయే పనులను వివరించాలని సూచించారు. అదేవిధంగా ఎలక్షన్స్‌లో గెలవాలంటే ఓటర్ లిస్టుపై అవగాహన ఉండాలని, ప్రతీ బూతులో ఆ బూతుకు సంబంధించిన కార్యకర్తలను బూత్ ఏజెంట్‌గా వనియమించాలని సూచించారు. ఈ కార్యక్రమం తరువాత మణిరత్నం నాయుడు ఆల్విన్‌కాలనీలో ఏస్సీ మోర్చా కార్యకర్త ఇంట్లో భోజనం చేసిన అనంతరం రాజేశ్వరి వృద్ధాశ్రమంలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరదాల నరేష్, మువ్వ సత్య నారాయణ, రవీంద్రరావు, జానకిరామరాజు, రవికుమార్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, కో కన్వీనర్ మణిభూషన్‌చారి, డివిజన్ అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, మహిళా నాయకురాలు ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ కార్యకర్తల సంబరాలు

తన తండ్రి ముఠాగోపాల్‌కు స్వీట్స్ తినిపిస్తున్న తనయుడు ముఠాజైసింహా

చిక్కడపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త: ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పేరునుప్రకటించడంతో ఆ పార్టీ కార్యకర్తలు, నేతలంతా సోమవారం సంబురాలు జరుపుకున్నారు నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో నేతలంతా రోడ్లపైకి వచ్చి బుక్కాగులాల్ చల్లుకుని మిఠాయి లు పంచి పెడుతూ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో సిఎం కెసిఆర్ ఎమ్మెల్యేలుగా పోటీ చేసే జాబితాలో ముఠాగోపాల్ పేరునుప్రకటించగానే నేతలకు తమ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. బిఆర్ ఎస్ నేతలు వల్లాల శ్యామ్‌యాదవ్, గాంధీనగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, నేతలు ఆర్.వివేక్, బాలూయాదవ్ ముఠాగోపాల్‌ను కలిసి సత్కరించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

సంజీవరెడ్డి నగర్, ఆగస్ట్ 21, ప్రభాతవార్త : బికె గూడా, సాయిబాబా నగర్ కాలనీలో 19లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజి పనులకు సోమవారం కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అర్జున్ పటేల్‌గౌడ్, జనరల్ సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి ఆగస్టు 21 ప్రభాతవార్త: ఎన్నిలెప్పుడు వచ్చినా ముషీరాబాద్ నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని మాజీ ఎంపి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్‌కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రామ్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ జోహార్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఆర్.కల్పనాయాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పాశం అనీల్‌యాదవ్, కె.అంజియాదవ్, సయ్యద్ ఉజేర్ హుస్సేన్, సయ్యద్ ఇఫామ్ హుస్సేన్, మీర్ లాయక్ ఆలి, రెహ్మత్ పాషా, ఖాసిం పాషా, కె.ఎస్వామి, బల్వంత్‌రెడ్డి తదితరులతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, కాంగ్రెస్ పార్టీకి అభిమానులు, శ్రేణులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రేమించే వ్యక్తులున్నారని, ఈ వారంతా ఎప్పుడుఎన్నిలొస్తాయా, ఎప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిద్దామా అనే ఉత్సాహంతో ఉన్నారని అన్నారు.

లాలాపేట్‌లో బొడ్రాయి ప్రతిష్టాపన

లాలాపేట్ బొడ్రాయి పునం ప్రతిష్టాపనలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

తార్నాక, ఆగస్టు 21 ప్రభాతవార్త: లాలాపేట్‌లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకలో డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ పాల్గొని భూమి పూజ చేశారు. శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్దంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు సుఖశాంతులు, అభివృద్ధే తమకు ముఖ్యమన్నారు. అన్ని వార్డాల ప్రజలు ఆనందంగా ఉండాలనే తాము తపిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నేత త్రినేత్ర గౌడ్, బొడ్రాయి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వంజరి ముత్తయ్య, సిహెచ్ సునిల్ ముదిరాజ్, చింత కృష్ణస్వామి, రవి, వంజరి వెంకటేష్, నాగు, వనజ, మల్కరి పద్మ పాల్గొన్నారు.

బొడ్రాయి శంకుస్థాపనలో పాల్గొన్న మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి

బొడ్రాయి పునం ప్రతిష్టాపన కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు, మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. లాలాపేట్ ప్రజలందరికి శుభం కలుగాలని చేస్తున్న ఈ వేడుకకు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

నాగుల పంచమి రోజు మహిళలు ప్రత్యేక పూజలు చేసే అనావాయితీ ఉంది : శ్రీగణేష్

బొల్లారంలోని నాగపంచమి సందర్భంగా అన్నదానంలో పాల్గొన్న శ్రీగణేష్ తదితరులు

తిరుమలగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త: నాగుల పంచమి మహిళలకు అత్యంత ప్రీతిదాయకరమైన నాగుల పంచమి జరుపుకోవడం అభినందనీయమని శ్రీగణేష్ పౌండేషన్ చైర్మన్ శ్రీగణేష్ అన్నారు. నాగుల పంచమి సందర్భంగా బొల్లారం నాగదేవత ఆలయంలోని నల్లపోచమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్నిఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీగగణేష్ పౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.శ్రీగణేష్ పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కరన్‌లాల్, దినేశ్, సంతోష్, శ్రీను, సాయి, బిఆర్ఎస్ నాయకులు విక్కీ,శరత్, గౌతమ్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా : కె.బి.శంకర్ రావ్

తిరుమలగిరి,ఆగస్టు 21 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని కె.బి.శంకర్ అన్నారు. సోమవారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధిలోని శాస్త్రీ నగర్‌లో బిజెపి పార్టీ ఆదేశాల మేరకు కె.బి.శంకర్ రావ్ కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ప్రధానంగా మంచినీటి సమస్యతో పాటు భూగర్భడ్రైనేజీ, సమస్య ఎక్కువగా ఉందని, అదే విధంగా రేషన్ కార్డులు, డబుల్‌బెడ్‌రూమ్‌లు అందకుండా చేస్తున్నారని కాలనీ వాసులు ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధిలోని అన్ని కాలనీల్లో నెలకొన్న సమస్యలను కంటోన్మెంట్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కార మార్గం చూపిస్తానని కాలనీ వాసులకు ఆయన హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో మూడవ సారి కెసిఆర్ సిఎం కావడం ఖాయం : ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త: రాష్ట్రంలో మూడవ సారి సిఎంగా కెసిఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ టికెట్‌ను ప్రకటించిన అనంతరం గాంధీనగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాతో కలిసి మాట్లాడారు. తనకు రెండవసారి పోటీ చేసే అవకాశాన్ని కల్పించిన సిఎం కెసిఆర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తాను నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధియే తనను తిరిగి గెలిపిస్తుందన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా రూ.450కోట్ల వ్యయంతో దేశంలో ఎక్కడాలేని విధంగా 2.5కిలోమీటర్ల పొడవుగల స్టీల్‌బ్రిడ్జ్ నిర్మాణాన్ని నియోజకవర్గంలో చేపట్టడం చరిత్ర అని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రధానంగా హుస్సేన్‌సాగర్ రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టి వర్షం పడ్డ సమయంలో నీరు ఇళ్ళలోకి రాకుండా శాశ్వత పరిష్కారం చేపట్టడం జరిగిందని, పద్మాకాలనీలో సమస్యల పరిష్కారం చేపట్టడం జరిగిందని, దీంతో పాటు అనేక ప్రధాన

సబితారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం

క్యాంపు కార్యాలయం వద్ద సంబరాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

సరూర్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ప్రకటించడంపై బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేసి సంబరాలు జరిపాయి. ఈ సందర్భంగా జిల్లెల గూడ ఆర్‌సిఐ రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మురుకుంట్ల అరవింద్‌శర్మ, అర్కల కామేష్‌రెడ్డి, నాగేశ్, దిండు భూపేష్‌గౌడ్, జె.శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, ఊర్మిళ, అనిల్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ వైద్య సేవలు అందించాలి : డాక్టర్ నాగేశ్వరరెడ్డి

ఎల్.బి.నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: మ్యాక్సీలో ఫేషియల్‌సర్జరీలో వస్తున్న అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వైద్యులు మరింత నాణ్యమైన సేవలు అందించాలని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఐజి ఆసుపత్రిలో అసోసియేషన్ ఆఫ్ ఓరల్ అండ్ మ్యాక్సీలో ఫేషియల్ సర్జన్ ఆఫ్ ఇండియా తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8వ వార్షికోత్సవసదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక టెక్నాలజీని వైద్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహబూబ్‌నగర్‌కు చెందిన ఎస్వీఎస్ డెంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ వివేకవర్ధన్‌రెడ్డికి 2023 లైఫ్‌టైం అచీ ్వ మెంట్ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో సదస్సు గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌రెడ్డి, వైద్యులు కొక్కుల నవీన్, తేనేటి హరీష్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ వెనగల, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హమాలి బస్తీలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

సైదాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: సైదాబాద్‌డివిజన్ హమాలిబస్తీలో నూతన సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో ధ్వంసమైన రోడ్లస్థానంలో నూతన రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ వెంకన్న, వనజ, విజయ, అనిత, లావణ్య, లక్ష్మి, వాణి, మధు, శ్రీకాంత్, నర్సింగ్‌రావు, గోపాల్ పాల్గొన్నారు.

బీబీపి కోర్సులో చేరడానికి ఈనెల 28 నుంచి సెప్టెంబరు 4వరకు దోస్త్ స్పెషల్ డ్రైవ్

హయత్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి బి.బి.ఏ కోర్సులో చేరడానికి ఈనెల 28నుంచి సెప్టెంబరు 4 వరకు అవకాశాన్ని పొడిగించినట్లు ప్రిన్సిపల్ జోత్స్నప్రభ ఒక ప్రటకలో తెలిపారు. ఈమేరకు దోస్త్ ద్వారా స్పెషల్ డ్రైవ్‌ను కొనసాగిస్తున్నట్లుపివిరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు వెబ్‌ఆప్షన్ ఇవ్వాలని సూచించారు. బహుళ జాతికంపెనీలు, దేశీయ కార్పొరేట్ సంస్థలు, విదేశాల్లో ఎంబీఏ చదవడానికి, ఉద్యోగ అవకాశాల కోసం బీబీఏ కోర్సు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు బీబీఏ కోర్సు ఇతర సాధారణ డిగ్రీలతో సమానంగా అవకాశాలుంటాయని విద్యార్థులు స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తెలంగాణలో డబల్ ఇంజన్ సర్కార్ ఖాయం : ఎమ్మెల్యే రవి సుబ్రహ్మణ్యం

ఎల్.బి.నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఎన్నికలలో డబల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని కర్ణాటక ఎమ్మెల్యే రవి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఆర్‌కెపురం డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డివిజన్‌కు సంబందించిన శక్తి కేంద్ర ఇంచార్జ్, బూత్‌స్థాయి అధ్యక్షుల సమావేశానికి సోమవారం ముఖ్యఅతిధిగా రవి సుబ్రహ్మణ్యం హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ కుటుంబం దొరల పాలన కొనసాగిస్తున్నారని రానున్న ఎన్నికలలో వారిని ఇంటికి పంపించడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధానకార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, ఎం.సుదర్శన్‌రెడ్డి, కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సబ్యులు ధీరజ్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మహేష్, సుధాకర్‌శర్మ, ఇండస్ట్రియల్ చెర్మన్ గడ్డం సునీతరెడ్డి, జిల్లా కార్యదర్శి యాదయ్య, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం అధ్యక్షుడిగా నర్రా పాండు

నూతన అధ్యక్షుడు పాండును సన్మానిస్తున్న విష్ణేష్ తదితరులు

తుర్కయంజాల్, ఆగస్టు 21 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ వడ్డెర కులస్తులకు ప్రభుత్వం అండగా ఉండాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విగ్నేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో వడ్డెర సంఘం కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వడ్డెర నాయకులతో కలిసి తుర్కయంజాల్ మున్సిపాలిటీ వడ్డెర సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. వడ్డెర సంఘం అధ్యక్షుడిగా నర్రా పాండు, ప్రధాన కార్యదర్శి సైదయ్య, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, కోశాధికారి నర్రా శ్రీధర్, కార్యనిర్వాక సభ్యులుగా సందీప్, శేఖర్, శ్రీకాంత్, వెంకన్న, చిరంజీవి, సందీప్, తదితరులు ఎంపిక చేసారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ సంఘం వడ్డెర్లకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఘనంగా నందీశ్వర, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన



పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మలక్‌పేట, ఆగస్టు 21 ప్రభాతవార్త : చాదర్‌ఘాట్ ఉస్మాన్‌పురాలోని ఉమా మహేశ్వర దేవాలయంలో ఘనంగా నందీశ్వర విగ్రహ ప్రతిష్టాపనతో, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, హోమాలు తదితర పూజా కార్యక్రమాలను భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. యాదాద్రి దేవాలయ స్థపతి డాక్టర్ సుందర్‌రాజన్, ప్రశదశర్మ బృందం ఆధ్వర్యంలో ప్రతిష్టాపన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ బి.శంకర్, నిర్వాహకులు నాచం సుధాకర్ మాట్లాడుతూ 3 రోజులనుండి ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయరాంసింగ్, ప్రభాకర్, న్యాయవాదులు ఎస్.శ్రీనివాసరావు, ప్రదీప్‌గౌడ్, మోహన్‌చారి, శాంతిలాల్, రాజు, కిషోర్‌లాల్‌యాదవ్, మకన్‌లాల్, హనుమంతరావు, జై భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ నూతన పాలక మండలి సభ్యులు

సైదాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: చారిత్రక నేపథ్యం కలిగి రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఒకటిగా, రంగారెడ్డి జిల్లాలోనే అత్యధిక ఆదాయం కలిగిన దేవాలయంగా ఉన్న కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం నూతన పాలక మండలి ధర్మకర్తలు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నల్ల రఘుమారెడ్డి, గోగిరెడ్డి అంజిరెడ్డి, మేక సురేందర్ రెడ్డి, ఛాతిరి మధుసాగర్,నారగోని శ్రీనివాస్‌యాదవ్, గౌడూరు మధుసూధన్ రెడ్డి, చీర తిరుమలేష్, చేగోని సురేష్‌గౌడ్, బిల్లకంటి కిరణ్ కుమార్, బీసు కుంట్ల సతీష్‌గౌడ్, మేకల యాదగిరి, ముద్ద కళ్యాణ్‌చక్రవర్తి, బబ్బురి ఆనంద్ కుమార్‌గౌడ్, సంబరాజు శైలజలు ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లాఅసిస్టెంట్ కమీషనర్ టి.శేఖర్, ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్‌లు పాలకమండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా సీనియర్ అర్చకులు జయశంకర్ ప్రసాద్ శుక్లా కొనసాగుతారు. ఏడాది పాటు నూతన పాలక మండలి పదవిలో కొనసాగుతుంది. పాలక మండలి ఛైర్మన్ ఎన్నిక త్వరలోనే జరుగనుంది. ఈ కార్యక్రమంలో దేవాలయం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసశర్మ, దేవిరెడ్డి కమల సుధీర్‌రెడ్డి, అమరవాది లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డి అభ్యర్థిత్వం ఖరారుతో సంబరాలు

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న రాహుల్‌గౌడ్, ఉదయ్‌గౌడ్

ఎల్.బి.నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఖరారు చేయడం పట్ల పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సిఎం కేసీఆర్ సోమవారం పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. అందులో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేరును ప్రకటించడం పట్ల కొత్తపేట డివిజన్ పార్టీ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు ఉదయ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. సుధీర్‌రెడ్డికి టికెట్ ఖరారు కావడం పట్ల నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

రాఘవేంద్రనగర్ కాలనీలో సిసి రోడ్డు పనులు : గీత

ఉప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్ రాఘవేంద్రనగర్ కాలనీలో రూ.17లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో ప్రణాళికబద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో డిఇ నిఖిల్‌రెడ్డి, ఎఇ రాజ్‌కుమార్, బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, కె.జగన్, సోమేష్, శ్యామ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మైనంపల్లిని అభ్యర్థిగా ప్రకటించడం పట్ల హర్షం : పిట్ల శ్రీనివాస్

సంబరాలు జరుపుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

మల్కాజిగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును నియోజక వర్గానికి రెండవసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా సీఎం కేసీఆర్‌కు మల్కాజ్‌గిరి సర్కిల్ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలుపుతూ బాణా సంచా కాల్చిమిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, బద్దం పరశురాంరెడ్డి, జిఎన్‌వి సతీష్‌కుమార్, రామ్మూయాదవ్, గుండా నిరంజన్, ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి, నర్సింగ్‌రావు, ఉపేందర్, నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాగుల పంచమి సందర్భంగా నాగదేవతకు పూజలు : కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి

నేరెడ్‌మెట్, ఆగస్టు 21 ప్రభాతవార్త : నాగదేవతను భక్తి శ్రద్ధలతో పూజిస్తే దోశాలు పూర్తిగా పోతాయని నేరెడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాగుల పంచమి సందర్భంగా డివిజన్ పరిధిలోని జెజెనగర్ నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగుల పంచమి సందర్భంగా నాగదేవతను భక్తి శ్రద్ధలతో పూజించాలని ఆమె సూచించారు. అనంతరం యువనేత నవీన్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివ, యాది, రాజేష్, ఉత్తమ్‌రెడ్డి, నవీన్, రోజ్, రోహిత్, అవినాష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నేడు వాజ్‌పేయినగర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేరెడ్‌మెట్, ఆగస్టు 21 ప్రభాతవార్త : విద్యుత్ సరఫరాకు చెట్లు అడ్డంగా ఉన్న కారణంగా నేడు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని వాజ్‌పేయినగర్ సబ్‌స్టేషన్ ఏఇ గోపాల్ పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ పరిధిలోని రామకృష్ణపురం, రాధాకృష్ణ హౌసింగ్ సొసైటి, ఫీడర్ లైన్ పరిధిలోని శ్రీ కాలనీ, బాలాజీ కాలనీ, అంతయ్య కాలనీ, జి.కె నగర్ తదితర ప్రాంతాల్లో నేటి ఉదయం 9గంల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఆర్.కె.హెచ్ కాలనీ, సాయినగర్, సాయినాధపురం, తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంల నుండి సాయంత్రం 5:30గంల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

లక్ష్మారెడ్డికి టిక్కెట్ కేటాయింపుపై సంబరాలు



స్వీట్లు పంచి సంబరాలు చేస్తున్న బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

ఉప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త : బిఆర్ఎస్ అభ్యర్థిగా సీనియర్ నేత బండారి లక్ష్మారెడ్డికి టిక్కెట్ కేటాయించడంపై ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేతలు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఉప్పల్ డివిజన్‌లో బిఆర్ఎస్ నేతలు ఆకుల మహేందర్, పోగుల దయాకర్‌రెడ్డి, అన్న బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో సిఎం కెసిఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కడిగే శేఖర్, సుక్క కిరణ్, శ్రీనివాసాచారి, రాంరెడ్డి, నిరంజన్‌చారి,అల్వాల నాగరాజు, ప్రదీప్‌రెడ్డి, ఈగ సంతోష్, నవీన్‌గౌడ్, ఎం.సర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. నేతలు బింగి భరత్‌గౌడ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిలుకానగర్‌లో బిఆర్ఎస్ నేతలు ఆకిటి బాల్‌రెడ్డి, జెల్లి మోహన్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. రామంతాపూర్‌లో బిఆర్ఎస్ నేతలు పి.శ్రీకాంత్‌గౌడ్, చాంద్‌పాషా, బోసాని పవన్‌కుమార్ తదితరుల ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి గోరంత... ప్రచారం కొండంత : మల్‌రెడ్డి రాంరెడ్డి

మల్‌రెడ్డి రాంరెడ్డిని సత్కరిస్తున్న నాయకులు

హయత్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెబుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి లాగుతోందని కాంగ్రెస్ పార్టీ ఎల్.బి.నగర్ ఇంఛార్జీ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి ఆయన హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని పలుకాలనీల్లో పర్యటించి సరోజని ఎన్‌క్లేవ్‌లో నిర్వహించిన సమావేశానికి హాజరైన 15 కాలనీలకు చెందిన ప్రతినిధులు ఆయనకు సమస్యలను ఏకరువు పెట్టారు. కాలనీల్లో డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు, రోడ్ల సమస్య ఉందని, రాత్రివేళ రక్షణకోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పలు కాలనీల్లో ప్రభుత్వ స్థలాలు, పార్కులు కబ్జాలకు గురవుతున్నాయని వివరించారు.దీనిపై రాంరెడ్డి స్పందిస్తూ ఎల్.బి.నగర్‌లో అభివృద్ధి గోరంత... ప్రచారం కొండంత జరుగుతోందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ భూముల కబ్జామీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంలో లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జనాభా అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి కనీస మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, గజ్జి శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నితిన్, శ్యాంప్రసాద్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

నగదు వసూళ్లకు పాల్పడుతున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి : బాబు శ్రీనివాస్

మలక్‌పేట, ఆగస్టు 21 ప్రభాతవార్త : అజంపుర డివిజన్ వార్డు కార్యాలయంలో వెరిఫికేషన్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ఓంసింగ్‌పై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాబు శ్రీనివాస్ గ్రేటర్ అధికారులకు ఫిర్యాదు చేసారు. ఈ మేరకు మలక్‌పేట సర్కిల్-6 డిసి కార్యాలయంలో ఫిర్యాదు అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనన, మరణ సర్టిఫికేట్లకోసం నిరుపేదల నుండి ఓంసింగ్ నగదు వసూళ్లు చేస్తున్నారని, కార్యాలయంలో అందుంబాటులో ఉండడంలేదని ఇతనిపై తగిన చర్యలు తీసుకుని పేదలకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను కోరారు.

బాలాపూర్‌లో ఘనంగా నాగుల పంచమి

అభిషేకాలు నిర్వహిస్తున్న బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

సరూర్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామంలో సోమవారం నాగుల పంచమి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు స్థానిక ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్థానిక శివాలయంలో అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

మాతృదేవోభవ ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు

సరూర్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: అనాధలు, మతిస్థిమితం లేని వారిని ఆదరిస్తున్న నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ ఆశ్రమంలో సోమవారం భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి అనాధలకు, మతిస్థిమితం లేని వారికి విశేష అన్నదానం చేసి పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకుడు గట్టు గిరి, మర్రి నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న ఉపేందర్‌రెడ్డి



చెక్కు అందజేస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: ఆపదలో ఉన్న వారికి ఆపనా హస్తం అందిస్తానని రాష్ట్ర యువజన కాంగ్రెస్‌నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ మార్గదర్శికాలనీలోని 5 రోజుల క్రిందట కాన్సర్ మహమ్మారితో యాదగిరిగౌడ్ మృతి చెందిన సమాచారాన్ని అతని మిత్రులు ఉపేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన ఉపేందర్‌రెడ్డి వెంటనే మానవతా దృక్పథంతో యాదగిరిగౌడ్ ఇద్దరి చిన్నారుల పేరిట రూ. 20వేల చెక్కును సోమవారం ఆయన కుటుంబ సబ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, వీరేష్, నరేష్ (చిట్టి), రవి, మల్లేష్, దినేష్, శ్రావణ్, బాలు, మహేష్, కిరణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే

లబ్దిదారులకు బీసీ బంధు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీసీ బంధు పథకం కోసం ఎంపిక చేసిన 300మంది లబ్దిదారులకు రూ.3 కోట్ల విలువ చేసే చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ బీసీ బంధు పథకంద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. బీసీ బంధు పథకం ద్వారా బీసీలకు ఆర్థిక సహాయం అందించడం అనేది ఇకపై నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, దరఖాస్తుదారులు తమకు రాలేదని ఎవ్వరు నిరాశకు పడకూడదని మిగిలిన వారికి కూడా బీసీ బంధు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, భవాని ప్రవీణ్, సాగర్‌రెడ్డి, సామ తిరుమలరెడ్డి, నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, దేరంగుల కృష్ణ, డివిజన్ల అధ్యక్షులు లింగాల రాహుల్‌గౌడ్, తోట మహేశ్‌యాదవ్, శ్రీశైలం యాదవ్, చిరంజీవి, శ్రీధర్ గౌడ్, సుర్వి రాజుగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మలక్‌పేట బిఆర్ఎస్ అభ్యర్థిగా అజిత్‌రెడ్డిని ప్రకటించడం అభినందనీయం : చల్లూరి

అజిత్‌రెడ్డిని అభినందిస్తున్న రఘునందన్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట, ఆగస్టు 21 ప్రభాతవార్త : మలక్‌పేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా మూసారాంబాగ్ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకుడు తీగల అజిత్‌రెడ్డిని సిఎం కెసిఆర్ ప్రకటించడం అభినందనీయమని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. అనంతరం బాణా సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో పని చేసేవారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అజిత్‌రెడ్డిని ప్రకటించడంపట్ల సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మలక్‌పేట బిఆర్ఎస్ ఇంఛార్జి ఆజం అలీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు దాసురావు, అభిషేకం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతోనే అభివృద్ధి : మేయర్



పనులు ప్రారంభించిన మీర్‌పేట్ మేయర్ దుర్గ, అక్కి మాధవి తదితరులు

సరూర్‌నగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త: మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతోనే మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి జరుగుతున్నదని మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ అన్నారు. కార్పొరేషన్‌లోని 45వ డివిజన్ కేశవరెడ్డి కాలనీ, డైనమిక్ కాలనీల్లో చేపట్టిన మంచి నీటి ఫీడర్ పైప్‌లైన్, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు సోమ